

అక్కినేని ఫౌండేషన్ అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్న సుద్దాల అశోక్‌తేజ, నాగేశ్వర్, వనజీవి రామయ్య, కమల ప్రసాదరావు, కిషోర్‌బాబు, వివేక్‌తేజ, సింహాచలశాస్త్రి తదితరులు

# అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల ప్రదానం

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమెరికా అక్కినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కరీంనగర్ వేదికగా అయిదో అక్కినేని అంతర్జాతీయ పురస్కార ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, మేయర్ రవీందర్ సింగ్‌లు కరీంనగర్ కళా ప్రస్థానాన్ని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అక్కినేనికి సినారెతో ఉన్న అనుబంధం దృష్టిలో పెట్టుకొని కరీంనగర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అతిథుల చేతుల మీదుగా రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, పారిశ్రామికవేత్త సజ్జా కిషోర్‌బాబు, హరికథకుడు డాక్టర్ ముప్పవరపు సింహాచలశాస్త్రి, ప్రతిమా వైద్యకళాశాల, వనజీవి రామయ్య, చిత్రకారిణి డాక్టర్ కమలా ప్రసాదరావు, మార్షల్ ఆర్ట్స్‌లో అంతర్జాతీయ కీర్తి గడించిన చేరుపల్లి వివేక్‌తేజలకు పురస్కారాలు ప్రదానం చేశారు.